


ఫరియా



# నటుడు నితిన్ భార్య కోసం షూటింగ్‌కు సెలవు

యంగ్ హీరో నితిన్ సక్సెస్, ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నాడు. చివరిగా నితిన్ మాచర్ల నియోజకవర్గం మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. కమర్షియల్ యాక్షన్ జోనర్ లో వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులని నిరాశ పరిచింది. నితిన్ చివరిగా భీష్మ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. అవుట్ అండ్ అవుట్ కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా ఆ చిత్రం వెంకీ కుడుముల దర్శకత్వంలో వచ్చింది. మరల ఇప్పుడు వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్ రాబిన్ హుడ్ అనే మూవీ చేస్తున్నాడు. ఇది కూడా కామెడీ అండ్ యాక్షన్ ఎంట్టంల్గ□నర్ గానే ఉండబోతోంది. శ్రీలీల ఈ చిత్రంలో నితిన్ కి జోడీగా నటిస్తోంది. దీంతో పాటుగా దిల్ రాజు బ్యానర్ లో వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తమ్ముడు మూవీ నితిన్ చేస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. మారేడుమిల్లిలో కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారంట. కాంతారా ఫేమ్ సప్తమి గౌడ ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇదిలా ఉంటే నితిన్ ఇప్పుడు ఈ సినిమాల షూటింగ్స్ నుంచి రెండు నెలలు బ్రేక్ తీసుకోవాలని అనుకుంటున్నారంట. నితిన్ 2020లో షాలిని కందుకూరిని వివాహం చేసుకున్నారు. ఇద్దరిది ప్రేమ వివాహం. ఇద్దరు కూడా ప్రస్తుతం హ్యాపీ లైఫ్ లీడ్ చేస్తున్నారు. కొంతకాలం క్రితం షాలిని గర్భవతి అయ్యిందంట. ఆమెకి సెప్టెంబర్ లో డెలివరీ డేట్ ఇచ్చారంట. దీంతో రెండు నెలల పాటు భార్యతో స్పెండ్ చేసేందుకు నితిన్ షూటింగ్స్ కి బ్రేక్ ఇవ్వాలని అనుకుంటున్నారంట. రాబిన్ హుడ్ సినిమాని డిసెంబర్ 20న రిలీజ్ చేస్తున్నట్లు మైత్రీ మూవీ మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. తమ్ముడు సినిమా షూటింగ్ ఆల్ మోస్ట్ చివరి దశకి వచ్చేసిందని టాక్ వినిపిస్తోంది. రాబిన్ హుడ్ మూవీని ఈ ఏడాదిలో రిలీజ్ చేయడం కష్టం కావచ్చేమో అనే ప్రచారం నడుస్తోంది. డిసెంబర్ లో దిల్ రాజు ప్రొడక్షన్ నుంచి గేమ్ చేంజర్ ప్రేక్షకుల ముందుకి రానున్న నేపథ్యంలో తమ్ముడు చిత్రాన్ని వచ్చే ఏడాదిలోనే ప్లాన్ చేసే ఛాన్స్ ఉందని టాలీవుడ్ వర్గాలలో వినిపిస్తోంది.

## పాట రాసాను.. పాడాను

శ్రీసింహా హీరోగా రానున్న చిత్రం 'మత్తు వదలరా 2' రితేశ్ రానా దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో ఫరియా అబ్దుల్లా కీలక పాత్రలో కనిపించనున్నారు. సెప్టెంబర్ 13న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈనేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈసందర్భంగా మీడియాతో మూవీ టీమ్ ముచ్చటించింది. 'నేను వర్క్ చేసిన టీమ్‌లలో ఇది బెస్ట్. షూటింగ్ చాలా సరదగా జరిగింది. ఈ సినిమా కోసం నేను ఓ పాట రాశాను. దాన్ని నేనే పాడి కొరియోగ్రఫీ చేశాను. కొత్తగా ఉంటుంది. ఎంజాయ్ చేస్తారు' అని ఫరియా అన్నారు. 'మత్తు వదలరా'తో నేను ఇండస్ట్రీకి వచ్చాను. 5 ఏళ్ల తర్వాత దాని సీక్వెల్‌కు వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి సినిమాలు తక్కువగా వస్తుంటాయి. ఫస్ట్ పార్ట్‌కు థియేటర్‌లోనే కాకుండా ఓటీటీలోనూ మంచి ఆదరణ లభించింది. దీని సీక్వెల్‌ను అలానే ఆదరిస్తారని ఆశిస్తున్నా' అని కాలభైరవ చెప్పారు. మొదటిభాగం అంచనాలకు మించి విజయం సాధించిందని శ్రీసింహా ఆనందం వ్యక్తంచేశారు.




# కొత్త ఎనర్జీతో కల్కి-2 పార్ట్

### మరో ఆరు నెలల్లో షూటింగ్ ప్రారంభిస్తాం

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి'. వైజయంతి మూవీస్ బ్యానర్‌లో వచ్చిన ఈ చిత్రం జూన్ 27న విడుదలై సూపర్‌హిట్ అందుకోవడమే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.1300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి రికార్డులను సృష్టించింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సీక్వెల్ ఉందని నాగ్ అశ్విన్ ప్రకటించిన విషయం తెలిసిందే. సీక్వెల్‌ను అయితే ప్రకటించారు కానీ ఎప్పుడు మొదలుపెట్టనున్నారు అనేది మాత్రం వెల్లడిరచలేదు. అయితే తాజాగా కల్కి 2 సినిమా షూటింగ్‌కు సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు నిర్మాతలు స్వప్నదత్, ప్రియాంకదత్‌లు. వీరిద్దరూ.. మాస్కో ఇంటర్నేషనల్ ఫిల్మ్ వీక్‌లో పాల్గొని అక్కడి మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ క్రమంలోనే మూవీ అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఈ మూవీ షూటింగ్ అప్‌డేట్‌పై నిర్మాత ప్రియంకా దత్ మాట్లాడుతూ.. కల్కి 2 షూటింగ్ మరో ఆరు నెలల్లో మొదలుపెట్టనున్నట్లు చెప్పారు. ఒక్కసారి మూవీ షూటింగ్ స్టార్ట్ అయితే వరుస అప్‌డేట్‌లను ఇస్తాం అని తెలిపారు. స్వప్నా దత్ మాట్లాడుతూ.. మొదటి పార్ట్ కంటే ఈ మూవీ కోసం ఎక్కువగా ఇంట్రెస్ట్‌గా ఉన్నాం. కల్కి నుంచి చాలా నేర్చుకున్నాం. కొత్త ఎనర్జీతో కల్కి 2ను మొదలుపెట్టబోతున్నాం అంటూ చెప్పుకొచ్చింది.



# ఐశ్వర్యతో ఆన్‌స్క్రీన్ బాగా ఉంటుంది: విక్రమ్

విక్రమ్ నటించిన తాజా చిత్రం 'తంగలాన్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ తో వర్కింగ్ గురించి విక్రమ్ స్పందించారు. ఆమె తనకు మంచి మిత్రురాలన్నారు. ఆమె కంటే ఎక్కువగా అభిషేక్ బచ్చన్‌తోనే తనకు మంచి అనుబంధం ఉందని చెప్పారు. తమ కాంబోలో వచ్చిన రెండు చిత్రాల్లోనూ ముగింపు బాధాకరంగా ఉంటుందని ఆయన తెలిపారు.'అభిషేక్ బచ్చన్ నాకు క్లోజ్ ఫ్రెండ్. దానివల్ల ఆయన కుటుంబసభ్యులతోనూ నాకు మంచి అనుబంధం ఉంది. ఐశ్వర్యరాయ్ మంచి మిత్రురాలు. ఆమె గొప్ప నటి. మా మధ్య చక్కని ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ఉంది. సినీప్రియులు దానిని ఆస్వాదిస్తుంటారు. ఇప్పటివరకూ మా కాంబోలో 'రావన్', 'పొన్నియిన్ సెల్వన్' చిత్రాలు వచ్చాయి. ఆయా చిత్రాల్లో మా పాత్రల ప్రేమకథకు సరైన ముగింపు ఉండదు. రెండు చిత్రాల్లోనూ ఆమె వేరే వ్యక్తి భార్యగా కనిపిస్తారు. చివరకు నా పాత్ర మృతి చెందుతుంది. అది ఫ్యాన్స్‌ను బాధకు గురిచేస్తుంది. ఇదే విషయంపై దర్శకుడు మణిరత్నంను నేను రిక్వెస్ట్ చేశా. మా ఇద్దరి పాత్రలకు సంతోషకరమైన ముగింపు ఇచ్చేలా ఒకే ఒక్క సినిమా చేయమని అడిగా. దానివల్ల అభిమానులు ఆనందపడతారని చెప్పా' అని విక్రమ్ తెలిపారు. విక్రమ్ - అభిషేక్ బచ్చన్ - ఐశ్వర్యరాయ్ కాంబోలో తెరకెక్కిన తొలి చిత్రం 'రావన్' మణిరత్నం దర్శకత్వం వహించారు. ఈ సినిమా క్లైమాక్స్‌లో విక్రమ్ పాత్ర మృతి చెందుతుంది. ఇదే కాంబోలో ఇటీవల వచ్చిన చిత్రం 'పొన్నియిన్ సెల్వన్' చోళుల వైభవం, ఆ సామ్రాజ్య పతనానికి కారణమైన విషయాలను తెలియజేస్తూ దీనిని రూపొందించారు. ఇందులో ఆదిత్య కరికాలన్‌గా విక్రమ్, నందినిగా ఐశ్వర్యరాయ్ నటించారు. ఇద్దరూ ప్రేమించుకున్నప్పటికీ అనివార్య కారణాల వల్ల నందిని మరో వ్యక్తిని పెళ్లాడాల్సి వస్తుంది. ఆదిత్య కరికాలన్ పాత్ర మృతితో ఈ సినిమా ముగుస్తుంది. 'తంగలాన్' విషయానికి వస్తే.. ఆగస్టు 15న ఈ చిత్రం దక్షిణాదిలో విడుదలై మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈనేపథ్యంలోనే శుక్రవారం దీనిని హిందీలో విడుదల చేశారు.

Owner, Editor, Printed & Published: Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. RNI NO TELTEL/2023/86487, Cell: 8125972476, website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com